# బొమ్మ

సి హెచ్. బాబ్జి

సాయంత్రం అయిదు గంటలయినా ఇంత దాకా మందు కొట్టిన రౌడీలా శివమెత్తి పోతున్నాడు సూర్యుడు శివమెత్తి పోతూ మండిపోతున్నాడు.

సూరిగాడు రిక్షా పెడల్‌ను శక్తిదీగా తొక్కాడు. ఏనుగ్గా రిక్షా మెల్లగా ముందుకు కదిలింది. సూరిగాడి రక్తపు బిందువొకటి చెమట రూపంలో రిక్షామీద పడింది సూర్య కిరణం వొకటి దాని మీద పడి 'నీదేనా?' అన్నట్టు సూరిగాడి కళ్ళలోకి చూసింది.

ముఖంపై కారుతున్న చెమటను చేత్తో తుడుచుకొని, రిక్షా గట్టిగా తొక్కాడు సూరిగాడు. రిక్షా జోరుగా కదిలింది.

సూరిగాడి బుర్రలో ఆలోచనల చక్రం గిర్రున తిరిగింది.

"దీనవ్వ! పొద్దుటే లెగిసి ఎవుడి మొకం సూసానోగాని మా గొప్ప బేరాల్దొరికినాయి... థూ! ఇసుమంటి బేరాల్దొరికితే సావుకోరి కేటిత్తాను.... గంజి కూడా తాగినట్టు లేను....మరింక దుర్గకు బొమ్మేటి కొంటాను..' నోట్లో ఊరిన పదార్థాన్ని కాండ్రించి ఉమ్మేసాడు.

ఎట్టాగైనా సరే.... ఎల్లుండి కల్లా బొమ్మ కొనిచ్చియల.... పాపం.... నానంటే ఎంత దయవో.... దయంతో అడిగినాది........' అయ్యో! బొమ్మ కొనవా..' అని. 'అలాగేనోయ్' అనగానే ఎంత సంబరపడిపోనాదో....ఎర్రిగుంట.

"ఏయ్! రిక్షా ...ఆపాపు"

కేక వినిపించగానే సూరిగాడి ఆలోచనలకు బ్రేకు పడింది రిక్షా ఆగింది. ఏనుగులాటి మనిషి ఎదురుగా.

"ఎక్కడికి బాబూ?" ఆపిన వ్యక్తిని అడిగాడు.

"ఫారెస్టాఫీసు కొస్తావా?" జవాబులాటి ప్రశ్న.

"వొస్తాను బాబూ ఎక్కండి."

"ఏవిమ్మంటావ్........?" బేరానికి నాంది.

"ముప్పావలా బాబూ!"

"నాకు బేరమంటే పడదోయ్. ముప్పై యిస్తాను. వస్తేరా" అంటూ ముందుకడుగేసింది ఏనుగు

సూరిగాడు ఏభై... నలభై అని తగ్గినా ఆయన మాత్రం ఎక్కనన్నాడు.

'కానీ....కష్టం కసింతెక్కువనిపిస్తు' అనుకొని బేరాన్నొదల్లేదు సూరిగాడు. రిక్షా కడుపుతోవున్న ఏనుగులా కదిలింది మెల్లగా.

ఫారెస్టాఫీసు దగ్గర ఏనుగును దించేసి డబ్బులు తీసుకున్నాడు. రిక్షా వెనుకకు త్రిప్పి, కొంచెం దూరం నడిపించి గబుక్కున ఎక్కాడు.

సూర్యుడు పెట్టిన బాధకు విచారిస్తున్నాయా! అనేలా ఒక్కసారిగా మేఘాలు

వర్షించటం మొదలెట్టాయి.

సూరిగాడి రిక్షా నాలుగ్గంటలు పాటు ఆక్కుండా కదిలింది.

దీనవ్వ! ఇటా బేరా ల్తగిలితే ఎల్లుండి కల్లా బొమ్మకొనేనూ! అనుకుంటూ ఇంటిదారి బట్టాడు సూరిగాడు.

రిక్షా అద్దె కట్టి, బియ్యం కొనగా మిగిలిన రెండ్రూపాయల నోటు జేబులో గరగరలాడింది.

• • •

సూరిగాడిది శ్రీకాకుళం. అక్కడే పుట్టి అక్కడే బతుకుతున్నాడు రెక్కల కష్టంతో రిక్షా తొక్కుతుంటాడు కాబట్టి రెక్కటు ముక్కలు చేసుకోక తప్పటం లేదు ఆ బాధ మరచిపోడానికి తాగటం వాడికి తప్పుకాదు. కాని అప్పుడప్పుడు తప్ప తాగుతుంటాడు అలా తాగినప్పుడు పెళ్ళాన్ని చితక తన్నేవాడు.

అటువంటప్పుడు మాత్రం చాలా భయపడేది వాడి కూతురూ, ఆరో ప్రాణమూ అయిన ఆరేళ్ళదుర్గ తాగడం వెందుకో తెలీలేదు దానికి.

ఎంతోమంది "తాగొద్దురా—తప్పురా అని చెప్పినా. "కాయకష్టం చేసుకునే వోడు ఓ "కాయు"చ్చుకుంటే తప్పే ఉన్నదు ఒప్పే ..." అంటూ పీక దాకా తాగి వాగుతుండేవాడు.ఎవరెన్ని చెప్పినా తాగుడు మానలేదు.

....కాని ఓ సాయంత్రం, చీకటిపడు తున్న వేళ, అలవాటుగా తాగొచ్చి గుడిసెలో దూరాడు సూరిగాడు గుడిసెలో ఎవరూ కనపళ్లేదు వెనక్కి తిరగ్గానే లోపలికొస్తున్న దుర్గ కనిపించింది.

"మీ యమ్మేదే?" అని తూలుతూ అడిగాడు సూరిగాడు.

"బావి కాడుంది"అంది దుర్గ.అన్నాక "నువ్వెందుకు తాగుతావురయ్యా?" అని కూడా అడిగింది.

విసురుగా "నోర్మూయ్యేస్" అంటూ దాని పక్కకు తోసి బయటికెళ్ళిపోయాడు సూరిగాడు.

సూరిగాడు తోసెయ్యగానే సన్నికల్లు మీద పడిన దుర్గకు సన్నికల్లు — నులక మంచం.... ఎదురుగా గోడకున్న దేవుడి పటమూ — తల్లక్రిందులుగా కనబడ్డాయి తరువాతింకేమీ కనబడలేదు.

గుడిసెలోంచి బయటికొచ్చిన సూరిగాడికి అయిదు నిమిషాల తర్వాతఎదురుగుండా ఏదో వాహనమూ— చంద్రుళ్ళేని ఆకాశంలో చుక్కలూ.... గిర్రున తిరుగుతున్న రిక్షా వెనక చక్రం గాలిలోనూ కనిపించి తర్వాత మరేం కనబడలేదు.

తర్వాత సూరిగాడు తాగడం మానేసాడు, పూర్తిగా.

మూడు పక్షాలు గడిచిన తర్వాత ఆ రోజే ఆస్పత్రి నుండి యింటి కొచ్చిన దుర్గ అయ్య ఒళ్ళోకూర్చొని"అయ్యా నాకో బొమ్మకొనవా? మంచిది" అని ముద్దుగా అడిగింది. ఆస్పత్రిలో వున్నప్పుడు తండ్రితో కాస్త చనువు పెరిగింది. "తప్పకుండా కొంటానే" అంటూ దాని రెండు బుగ్గల మీద ముద్దు పెట్టుకున్నాడు సూరిగాడు.

ఆకాశంలోంచి చంద్రుడు నిండుగా నవ్వాడు.

కాని ఏదో ఒకయిబ్బందివల్ల బొమ్మ కొనలేక పోయాడు "ఇదుగో....అదిగో

అంటూ మభ్యపెడుతూ వచ్చాడు.

నిన్నటితో ఖచ్చితమయిన నిర్ణయాని కొచ్చాడు సూరిగాడు. ఆ "నిన్న" సాయంత్రం బజారులో ఓ బొమ్మని చూసాడు. మెడచుట్టు ఎర్రటి అంచున్న పసువు పచ్చని సిల్కు గౌను తొడుక్కుని ఎంతో అందంగా — దుర్గలా — మెరిసి పోయే బొమ్మ. ఖరీదడిగితే "అర్రూపాయల"న్నాడు కొట్టువాడు. "అమ్మో!" అనుకున్నాడు సూరిగాడు.

కాని దుర్గ ఎంత మురిసి పోద్దో దీన్ని చూసి అని అనుకున్నాడు సూరిగాడు. ఆ ముక్కే చెప్పాడు దుర్గతో. వెంటనే "నాకు చూపియ్యవా? అయ్యా! నాకు చూపియ్యవా?" అంటూ ఒకటే గొడవ చేసింది దుర్గ. "చూపించడవేంటే! ఎల్లుండి కల్లా కొనిచ్చినా." అయినా — నువ్వే నబ్బురు బొమ్మనా వున్నావు నీకు బొమ్మెందుకే?" అంటూ ఏడిపించాడు, అది ఏడుపు మొదలెట్టగానే "పర్లే! రేపు చూపిత్తాగా." అంటూ సముదాయించి వూరుకోబెట్టాడు. రాత్రి నిద్దరలో కూడా దుర్గ కలవరించడం చూసి ఎలాగయినా కొనెయ్యాలనుకున్నాడు.

* * *

తెల్లవారింది. సూరిగాడు నాలుగు మెతుకులేసిన గంజితాగి బయటకొచ్చాడు గుడిసెలోంచి. రిక్షాను రెండు చేతులతో కళ్ళకద్దుకున్నాడు. "భగమతుడా! నీ పెతాపాన్ని కూసింత తగ్గించు సామీ!" అని సూర్యుడి కేసి ప్రార్థించాడు.

రిక్షా కదలింది. ఏడురోడ్లు జంక్షన్ చేరింది. కాలం గడుస్తోంది.

సూర్యుణ్ణి ప్రార్థించినా ప్రతాపాన్ని తగ్గించుకోలేదు. సూరిగాడికి తాపం పెరిగిపోతుంది. బేరాల్లేక పోవడంతో ఆ తాపం రెట్టింపవుతున్నట్టుంది.

ఆకలేసినట్టయి కడుపు తడుము కున్నాడు సూరిగాడు. అయినా యింటికి వెళ్ళబుద్ధి కాలేదు. "రేపటికల్లా బొమ్మ కొనియాల" అది వాడి ఆలోచన. "జేబులో రూపాయి కూడా లేదు అరవై పైసలున్నాయి. నిన్నటి రెండుతో రెండు అరవై .... ఇంకో అర్రూపాయుంటా సాలు.... అద్దైకూడా కట్టీయొచ్చు —"

"ఏయ్ రిక్షా!" ఎవరో ముసలాయన పిలుస్తున్నాడు తన పక్కవాడు జోరుగా వెళ్ళాడు. ఆయన రిక్షా ఎక్కేసాడు. "ఛత్. ముందు చూడవలసింది" అను కున్నాడు సూరిగాడు. స్టాండులో బడిక్కడే మిగిలాడు

"అరస విల్లొస్తావా?"

ఉలిక్కిపడి చూసాడు సూరిగాడు. పక్కగా ముగ్గురు.

"వొస్తానండీ.... ఎంతమందీ?"

"ముగ్గురవే.... ఏటిమ్మంటావ్?"

"మొత్తం నాలుగవుద్ది బాబూ!"

మూడున్నరకు బేరం కుదిరిందయ్యింది.

రిక్షా కదిలింది.


* * *

సాయంత్రం ఆరుదాటింది అరసవిల్లి నుండితిరిగొచ్చిన సూరిగాడు. ఆనందంగా యింటివైపు వెళుతున్నాడు. వాడి జేబులో అయిదు రూపాయలున్నాయి.

"రేయ్! ఆగరా...." అన్న అరు పుకు తుళ్ళి పడ్డాడు.

రిక్షా ఆగింది.

"ఏట్రా! లైటక్కర్లేదేటి?" అది




ం హాకరించింది.

సూరిగాడికి గుర్తొచ్చింది. లైటు వెలి
వలేదని

"యెలిగించాను గాని ఆరిపోయిం
బాబూ. సూసుకోవేలేదు. నర్దు
ప్పాడు

"కళ్ళు నెత్తిమీద కెలిపోనాయేట్రా.
పోతే మళ్ళ యెలిగించక్కరేదా....
....నాకే టోపీ ఏ పెడ్డామనుకున్నావా!
టోపీ అఆకారం గర్జించింది మళ్ళీ.

"అదికాదు బాబు."

"నువ్వేటి వెప్పొద్దు. నడు....
షను కాడికి" ఆ ఆకారం ఆజ్ఞాపిం
ంది.

సూరిగాడు దీనంగా చూసాడు.

అఆకారం చెయ్యి చాపింది. స్టేషను
పు కాదు. సూరిగాడి వైపు.

సూరిగాడు చెయ్యి యాంత్రికంగా జేబులోకెళ్ళి. రెండు రూపాయల నోటు బయట కొచ్చింది.

అఆకారం చెయ్యి ఆ నోటు జేబులో కెళ్ళింది.

సూరిగాడు ప్రాణం ఉసూరుమంది.

ఆఆకారం నోరు మూసుకుంది.

రిక్షా తాపీగా ముందుకు నడచింది.

వేడిగాడ్పు వీచింది. సూ
నిట్టూర్పులా.

• • •

అలవాటుకు విరుద్ధంగా బెల్లు
చకుండా గుడిసెలో కొచ్చిన త
చూసింది దుర్గ.

"అదేటయ్యా! బెల్లు కొట్ట
చ్చిసినావు?"

"మరి పోనానమ్మా!" అంటూ
పోయిన ట్యూబ్‌లా పీలసంగా
మీద కూర్చున్నాడు సూరిగాడు.

"అయ్యా! తప్పులెన్నువారు.... వచ్చిం నాకొచ్చేసిందయ్యా!" అంటూ చేతిలో పుస్తకం పట్టుకొని వచ్చింది దుర్గ.

దుర్గ మొహంచూసి. నవ్వు తెచ్చుకొని

"ఏదమ్మా! సను....యింటాను." అన్నాడు సూరిగాడు.

చదివింది దుర్గ. ఏది అవోలా నవ్వుకున్నాడు సూరిగాడు.

"ఏందయ్యా నవ్వుతావు....తప్పు నదివానా?" దుర్గ అంది.

"లేదమ్మా! నా బంగారుబొమ్మ తప్పెప్పుడు నదవదు." దగ్గరకు తీసుకుంటూ అన్నాడు సూరిగాడు.

దుర్గకు చటుక్కున గుర్తొచ్చింది.

"అయ్యా: అయ్యా! బొమ్మ సూపిత్తానన్నావు?" సంబర పడుతూ అడిగింది. గుడ్డిదీపపు వెల్తురు దుర్గ కళ్ళలోంచి సూరిగాడు కంట్లోకి ప్రతిఫలించి మెరిసింది. ముద్దుగా వున్న దుర్గ మొహాన్ని చూస్తూ "పదమ్మా!" అన్నాడు.

"ఏటి మావోయ్! యిట్టాగొచ్చి అట్టా గెలిపోతన్నవే! కూసింతాగు టీ తాగెళ్దాగాని" అంటూ లోపటి నుండి పెళ్ళాం కేక వినిపించింది.

టీ తాగి బయటి కొచ్చారిద్దరూ దుర్గను రిక్షాలో కూర్చోబెట్టి. లైటు వెలిగించి. బజారువైపు తొక్కడం మొదలెట్టాడు.

రంగురంగుల లైట్లతో బజారు వెలిగిపోతోంది. దుర్గ మొహంలాగా....దుర్గ మనసులో కోరికలాగా. ఏదో పాగుతోంది. ఊకొడుతున్నాడు ఓ దుకాణం ముందాపాడు రిక్షా.

"అదిగోయే దుర్గా! అదే నీబొమ్మ" అంటూ వేలితో చూపించాడు సూరిగాడు. అద్దాల వెనుక అందంగా మెరుస్తోందా బొమ్మ.

దుర్గ చూపు బొమ్మ మీదే ఉండిపోయింది.

"అబ్బో....ఎంత బాగుందో....మా అయ్య సానామంచోడు" దుర్గ పొంగిపోయింది.

మెరిసిపోతున్న దుర్గ కళ్ళు.మొహం చూసి "మాయింట తప్ప బుట్టిందీ.... మాలక్ష్మి....నా బంగారు బొమ్మ" అనుకున్నాడు సూరిగాడు మురిసిపోతూ.

"అయ్యా! దాన్నొకసారి ముట్టుకోనా" అంది దుర్గ ఆశగా.

"ఎందుకమ్మా!రాతిరి కట్టుకొచ్చినూ రేపట్నుండి దాన్నొగ్గకు. అన్నాడు సూరిగాడు అడిగి లేదనిపించుకోలేక.

"పోదాం పదమ్మా! ఆకలేత్తంది." అంటూ రిక్షాని వెనక్కు తిప్పాడు.

మెయిన్ రోడ్లోంచి చిన్న బజార్లోకి తిప్పాడు రిక్షాని. రిక్షా జోరుగా తొక్కనారంభించాడు.

దుర్గ కళ్ళముందు బొమ్మ కదుల్తోంది సూరిగాడి కళ్ళ ముందు దుర్గ మొహం మెదుల్తోంది.

"దుర్గని బేగిదించేసి రెండు బేరాల్చూయిస్తే. ఎట్టాగైనా బొమ్మనికొనెయ్యాల. పోలీసు నా కొడుకు అన్యాయంగా రెండ్రూపాయలు కొట్టేసినాడు. అవుంటేనా" సూరిగాడు ఊహలు ప్రేమల్లేని చక్రాలా నడుస్తున్నాయి.

"ఒరేయ్! రిక్షా...." గట్టిగా కేక

పెనపడ్డంతో సడన్ బ్రేకు వేశాడు. అల్లిపురం రోడ్డు ముందుకొచ్చాడు రిగ్గా "మురళీ హాలు కొస్తావా?" తూల్తూ అడిగాడా వ్యక్తి.

ఓనిమిషం తటపటాయించి "ఎక్కండి బాబూ!" అన్నాడు.

"మరి పిల్లో?" అన్నాడు దోసుబాబు.

"దిగిపోద్ది బాబూ!" అంటూ దుర్గ వైపు తిరిగి "దుర్గా! నువ్వింటికె పో. నా పీ బాబును దింపేసొస్తాను" అన్నాడు.

"నాకు బయమయ్యా!" అంది దుర్గ.

"పర్లే తల్లి బయమెందుకూ రోజూ బడికొస్తున్నావ్‌గా నువ్వెట్ల" "నాను బొమ్మట్టుకొని సిటంలో వచ్చేత్తానుగా."

మరి మాట్లాడలేదు దుర్గ. నెమ్మదిగా రిక్షా దిగుతూ అంది. "బేగొచ్చెయ్యా అయ్యా! నాను సూత్తూ కూకుంటాను."

దుర్గ ముందుకు కదిలింది.

రిక్షా మురళీ హాలు వైపు సాగింది.

• • •

దోసుబాబు రిక్షా దిగి రెండ్రూపాయల నోటునో దాన్ని నిర్లక్ష్యంగా సూరిగాడి చేతిలో పెట్టి 'చిల్లర లేదంటున్నా' వినిపించుకోకుండా ముందు సాగాడు తూల్తూ.

ఆ వ్యక్తికో దండంపారేసి, నోటును కళ్ళకద్దుకుని జేబులో పెట్టుకున్నాడు. హుషారుగా కొట్టువైపు కదిలింది రిక్షా.

అప్పుడే షాపు తలుపులు మూసెయ్యబోతున్నారు.

"బాబూ! ఒక్క నిట మాగండి. అల్లా ఆ ర్రూపాయల బొమ్మివ్వండి" షాపు మెట్టు ఎక్కుతూ అన్నాడు సూరిగాడు.

షావతను సూరిగాడి వైపు వింతగా చూసి సొమ్ము తీసుకొని బొమ్మను తెచ్చిచ్చాడు. సూరిగాడు దాన్నొకసారి ముద్దెట్టుకున్నాడు.

జోరుగా సాగుతున్న రిక్షా అల్లిపురం రోడ్డు దాటిన అర నిమిషంలో బ్రేకు పడింది. ఎదురుగా గుంపులా మూగి ఉన్నారు జనం.

రిక్షా దిగిన సూరిగాడు "ఏటి బాబూ, ఏటయ్యింది?" అనడిగాడు ఓ వ్యక్తిని.

## లోపం

ఎదుగుతున్న మనుషులు
ఎదగని మనసులు
గతి తప్పిన బ్రతుకులు
శ్రుతి మించిన అతుకులు
అణువు ఎంతటి ప్రయోజనకారో,
మహమ్మారిగా దాని వినియోగం
ఎక్కడికీ నీ ప్రయాణం అంటే
చెప్పున్న చోటుకీ అని కుసితం
అన్నట్లు
సమాజం అభివృద్ధి పక్కదారి
కొమ్మమీద కోతి
కూర్చున్న తనకొమ్మ నరికినట్లు
నాగరికత అభివృద్ధి
సవ్యత్వంలో చైతన్య రహితం
భవితవ్యానికి గొడ్డలి పెట్టు.

—అచ్చుల

తాగెబోతు నా కొడుకు బాగా తాగేసి ఆ వ్యక్తి అంటుండగనే ఓ యిద్దర్ని తొలగించుకొని లోపలకు చూశాడు.

అంతే!!!

సూరిగాడు బొమ్మ చేతుల్లోంచి జారి పోయింది

సూరిగాడికి తను చూస్తున్నది కలో, నిజమో అనుమానం వేసింది

నిజమే కనుక నవనాడులూ స్తంభించి పోయాయి. ఒక్క క్షణం.

అక్కడ జీపు క్రింద రక్తం మడుగులో దుర్గ!!! పీక మీంచి వెళ్ళిపోయి నట్టుంది చక్రం. మెడ చుట్టూ రక్తం మడుగు. సూరిగాడి చేతిలో బొమ్మ మెడ చుట్టూ గౌను అంచులా

"దు..ర గా..!" బావురు మన్నాడు దుర్గ మీద వాలిపోతూ.

"తల్లే! దుర్గా! ఎంత పనయిపోయా తల్లే నా నొచ్చిందాకా మాత్తానన్నావ్? నన్ను లేగొచ్చి మన్నావ్? నువు ముందెల్లి పోనావేటె తల్లీ దుర్గా! ఇదిగోయే తల్లీ! బొమ్మ తెచ్చేసినాను సూడే తల్లీ, బొమ్మ కోసరం మాత్తు కూకుంటానన్నావ్, బొమ్మలా తొంగుండి పోనావేటే తల్లీ! దుర్గా! దుర్గ తల్లీ గుండెలవిసి పోయేలా రోదిస్తూ పిచ్చిగా దుర్గ తల నిమిరాడు.

"నాను పాపిస్టోడ్నే. నా నొట్టి మతి లేనెదవనే దానికింత సిచ్చాదిగమంతురా! మా యింట తప్ప బుట్టినదీ మాలచ్చిమి అనుకున్నాను. ఆ ముక్కెప్పుడినీసిదో బగమంతుడు లచ్చిమి నాలాటోళ్ళ కాడ ఉండకూడదని తీసకెల్లిపోనాడు. అయినా లేనోళ్ళ పిల్లలేటి కోరగూడదు ఏటినీ."

లేచి ప్రక్కనే స్తంభానికి కట్టేసున్న జీపు డ్రైవరు వైపు అడిగేసాడు. జుత్తు పట్టుకుని గుంజాయించాడు

"ఒరేయ్! తాగుబోతు యమదరమ రాజా! ఎంత పని సేయిస్నినావురా. నా కడుపున సిచ్చెట్టేసినావ్రా నా కొడకా. ఆరేళ్ళకే నూరేళ్ళు నింపినావురా నా కూతురికి. ఒరేయ్ తాగి యే మూలొ్నో తొంగోలే పోనావ్రా? ఏ పెట్టుకో గుద్దించేసి నువ్వు సచ్చిపోలే పోనావా. ఒరే తాగుబోతు నా కొడకల్లారా. తాక్కుండిరా తాక్కుండి. తాగి జనాల పేనాలు తీస్ని యమదరమరాజులై పోకండి" అంటూ ఆవేశంగా అరుస్తూ డ్రైవరును ఎడా పెడా కొడుతున్న సూరిగాడిని విడదీసారు జనం.

నెమ్మదిగా దుర్గ కేసి చూడలేనట్లుగా చూసాడు.

దుర్గ కళ్ళు నిశ్చలంగా బొమ్మ పైపే చూస్తున్నాయి.

"నీకు బొమ్మే చివరకు మిగిలింది" అన్నట్టనిపించింది. "తాగుడు" కోసం "ఆపరేషను" చేయించీసుకున్న సూరిగాడికి.

కళ్ళు మూసుకున్నాడు ఇక చూల్లేని సూరిగాడు.

ఈ బాధ నేనూ భరించలేనన్నట్లూ మబ్బులచాటు కెళ్ళిపోయాడు చంద్రుడు.